# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 25 ఏప్రిల్ 2025 | ■ 10 పేజీలు




3

## రౌడీయిజంపై ఉక్కుపాదం

■ పద్ధతి మారకపోతే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం ■ రౌడీ షీటర్లకు ఎస్పీ మహాజన్ హెచ్చరిక



7

# బియ్యం మాఫియా సైలెంట్

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో సన్న బియ్యం పథకం సత్ఫలితాలు ఇస్తోంది. సన్న బియ్యంతో ఐదు రోజుల్లోనే రేషన్ దుకాణాలు మొత్తం ఖాళీ అయ్యాయి. దీంతో అధికారులతో పాటుగా నాయకులు సైతం ఊపిరి పీల్చుకున్నారు. దొడ్డు బియ్యం తీసుకునే రోజుల్లో బియ్యం కొనే వారు తెల్లవారితే చాలు... బియ్యం కొంటాం... నూకలు కొంటాం.. అంటూ ఆటోల్లో వచ్చేవారు.. వీరిని పట్టుకోవడానికి పోలీసులు, విజిలెన్స్ వారు వచ్చేవారు.. కొన్ని చోట్ల ముఠా తగాదాలు కూడా జరిగేవి... ప్రస్తుతం అమ్మేవారు, కొనేవారు లేక గ్రామాలు, పట్టణాలు ప్రశాంతంగా ఉన్నాయి. మధ్య తరగతి వారికి అపన్న హస్తం సన్న బియ్యం పథకం మధ్యతరగతి వారికి ఆపన్న హస్తం అందించడమే కాకుండా వారి జీవన శైలిలో సైతం మార్పు తెచ్చిందని అంటున్నారు. గతంలో సన్న బియ్యం కొనాలంటే, 30కిలోలకు రూ.1500 నుండి 2వేల వరకు ఖర్చు చేసేవారు. ఈడబ్బులు మిగిల్చుకొని ఏదైనా విలాసవంతమైన వస్తువు గానీ కొనుక్కోవడానికి ప్రణాళిక చేసుకుంటున్నామని కొందరు మహిళలు 'ప్రభాత సమాచారం'తో తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ పథకంతో పాటుగా మహిళకు రూ.2500 పథకం ఇస్తే తమ జీవితాలు మొత్తం మారిపోయే అవకాశం ఉందని వారు తెలిపారు.



10

### ఆదివాసీల అస్తిత్వంలో..

## ఇప్ప పువ్వు మూలాధారం

- ■ అడవి బిడ్డలు ఆదివాసీల దైవం ఇప్పపువ్వు
- ■ ఆదివాసీల ఆపద్బాంధువు ఇప్పచెట్టు..
- ■ అడవి బిడ్డలకు ఆర్థిక వనరుగా భరోసా
- ■ బలవర్ధక మందుల తయారీలో పువ్వు వినియోగం
- ■ 700 తెగల ఆదివాసీల జీవనాధారం ఇప్ప చెట్టు
- ■ ఆదివాసీలకు అడవి తల్లే సర్వస్వం..
- ■ ఇప్ప పువ్వు పండగలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసీల జీవన విధానం మొత్తం అడవిపై ఆధారపడి ఉంటుంది. అలా నివసించే ఆదివాసీలకు అడవిలో చెట్లు పుట్టలే వారికి మిత్రులు. ఆదివాసీలు ప్రకృతి ప్రేమికులు, ఆరాధికులని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.. గురువారం ఉట్నూరు మండల కేంద్రంలోని నిర్వహించిన ఇప్పపువ్వు పండుగ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసీలు పుట్టుక నుండి చావు వరకు వారి సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేకంగా ఉంటాయని, అడవిపై ఆధారపడి జీవనం సాగించే ఆదివాసీలకు ఇప్పచెట్టుతో విడదియలేని అనుబంధం ఉందన్నారు. ఆదివాసీల జీవనంలో భాగమైన ఇప్పచెట్టు ఆకులు, పూలు, కాయలు, పప్పు, బెరడు, చెట్టు గృహోపకరణాలు తయారీలో ఉపయోగపడుతుందన్నారు.



5

## భూ భారతితో సత్వర పరిష్కారం

- ■ భూ భారతి ద్వారా పెండింగ్‌లో ఉన్న సాదా బైనమాల క్రమబద్ధీకరణ
- ■ నూతన చట్టంతో భూసమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుంది ■ ప్రతీ ఒక్కరికి న్యాయం చేకూరుతుంది
- ■ భూభారతిపై అవగాహన అవసరం ■ అవగాహన సదస్సులో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..

జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు విస్తృతంగా కొనసాగుతున్నాయి. గురువారం నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజలకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యలు పరిష్కరించేందుకు వీలుగా భూభారతి చట్టం రూపొందించబడిందని తెలిపారు. గ్రామపాలన అధికారులను నియమించడం ద్వారా, భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు.

## కళాశాల భవనంపై నుంచి దూకి.. డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

### పోలీస్ జాగిలం

4లో

## తారా మృతి

- ■ నివాళి అర్పించిన ఎస్పీ అఖిల్ మహాజన్
- ■ పోలీస్ జాగిలం సేవలను కొనియాడిన ఎస్పీ
- ■ అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు





## రెండవ రోజు వడ్డీ వ్యాపారులపై కొరడా

- ■ జిల్లా వ్యాప్తంగా 10 మండలాల్లో 30 ప్రత్యేక బృందాలతో ఆకస్మిక దాడులు
- ■ జిల్లా వ్యాప్తంగా 31 మంది వ్యాపారులపై కేసులు నమోదు

### నీట్ పరీక్షకు

## ఏర్పాట్లు చేయాలి

మే 4న జరగనున్న యూజీసీ-నీట్ పరీక్షకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాజార్షి షాతో పాటు అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, విద్యా, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వివరాలు 3లో





# భూ భారతి చట్టం ద్వారా పెండింగ్ భూ సమస్యలకు పరిష్కారం

**భూభారతి అవగాహన సదస్సులో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**లోకేశ్వరం, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

రైతులకు వారి భూములపై సమగ్ర హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూ భారతి (నూతన ఆర్.ఓ.ఆర్) - 2025 చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి ద్వారా పరిష్కారం కాని సమస్యలకు కొత్త భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సాదాబైనామాల ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూములపై పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రభుత్వం క్రమబద్ధీకరించేందుకు వీలు కల్పించిందని వివరించారు. భూముల హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ కోసం కొత్త చట్టం అమలులో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ఆ దరఖాస్తులను ఆర్డీఓ, కలెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అభ్యంతరాలుంటే కలెక్టర్ దగ్గర అప్పీల్, ఆపై ల్యాండ్ ట్రిబ్యూనల్ వద్ద అవకాశాలు ఉన్నాయని వివరించారు. పురాతన అప్పీల్ వ్యవస్థలతో పోలిస్తే, ఈ కొత్త రెవెన్యూ కోర్టుల ద్వారా రైతులకు వేగవంతమైన న్యాయం లభిస్తుందని చెప్పారు. భూసమస్యలు, భూ వివాదాలపై రైతులకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి వార్షికంగా వాటిని ప్రజల ముందు ప్రదర్శిస్తారని, ఆధార్ తరహాలో భూమికి ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గ్రామాల్లో గ్రామ పాలన అధికారుల నియామకంతో రైతుల భూ సమస్యలు త్వరి తగతిన పరిష్కారం అవుతాయన్నారు. రైతులు అడిగిన వివిధ భూ సమస్యలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. అనంతరం లోకేశ్వరంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వరి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున రైతులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా టెంట్ తప్పకుండా ఉండాలన్నారు. నిరంతరం రైతులకు త్రాగు నీటిని అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి సంబంధించిన రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. వరి కొనుగోలుకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసిల్దార్ మోతీరామ్, ఎంపిడిఓ రమేష్, నిర్మల్, భైంసా ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు భీమ్ రెడ్డి, ఆనంద్‌రావు పాల్గొన్నారు.





## జిల్లా జడ్జీని కలిసిన కలెక్టర్

**మంచిర్యాల, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన ఎ.వీరయ్య ను జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థానంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ఇచ్చోడ, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండల కేంద్రంలోని స్థానిక ఓల్డ్ కాలానికి చెందిన దుబాక నరేష్ ఇటీవల అకాల మరణం చెందారు. తమ తోటిచిన్ననాటి మిత్రుడు దూరమవడంతో 2009-2010 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు 10 వేల రూపాయలు జమ చేసి నరేష్ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులుకొత్తూరు సాయిరాం, అన్నెల లక్ష్మణ్, నగేష్, నేదురు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## అందరి సహకారంతోనే ఆవార్డు

■ కలెక్టర్ రాజర్షి షా సన్మానించిన జిల్లా అధికారులు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఈ నెల 21 భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోది చేతులు మీదుగా అందుకున్న అవార్డు జిల్లా అధికారులు అందరి కృషి, సహకారంతోనే వచ్చిందని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఈ మేరకు అవార్డు అందుకున్న కలెక్టర్ రాజర్షి షాను గురువారం జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. ఇటీవలే జిల్లా అడ్మినిస్ట్రే షన్ కార్యక్రమంలో భాగంగా నార్నూర్ బ్లాక్ అస్పరేష నల్ ప్రోగ్రాం 2024 కు గాను జిల్లా కలెక్టర్ ఈ అవా ర్డుకు ఎంపికై ఢిల్లీలో ప్రధాని చేతుల మీదుగా అవార్డును ఆయన అందుకున్నారు.



ఈ సందర్భంగా జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది ఆయనను శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి పూర్తి ఏర్పాట్లు



**మంచిర్యాల, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఉచితంగా అందించేందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ద్వారా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి సంతోష్, టాస్క్ ఆర్‌సి మేనేజర్ సాయికుమార్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సి, సిం, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్, ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థుల వయస్సు 18-30 సం॥ల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బి.టెక్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ లోగా తమ వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ నెల 28వ తేదీన శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## పదోన్నతి మరింత బాధ్యత పెంచుతుంది

■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

■ 10 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

పోలీసు వ్యవస్థలో పదోన్నతితో విధుల పట్ల బాధ్యత మరింత పెరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందుతున్న 10 మంది కానిస్టేబుల్‌లకు గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి,అభినందనలు తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న పది మంది పోలీసు కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతితో ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు. జిల్లాలో 10 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి.. మొత్తం 28 మందికి పదోన్నతిరాగా అందులో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పదిమంది ఉండటం సంతోషకరం అని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో పని చేస్తున్న పదిమంది సిబ్బందికి నిర్మల్, జగిత్యాల్ జిల్లాలు కేటాయించడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదోన్నతి పొందిన సిబ్బందిని పోలీసు ముఖ్యకార్యాలయానికి ఆహ్వానించి చిహ్నాన్ని అలంకరించారు. పదోన్నతి పొందిన సిబ్బంది, ఆదిలాబాద్ జిల్లా నుండి బదిలీ అయిన స్థానం. జి సుభాష్ -నిర్మల్, ఈ సుదర్శన్ - నిర్మల్, ఎ ప్రకాష్ రెడ్డి -నిర్మల్, ఎం వీర ప్రకాష్ - నిర్మల్, బి గంగారెడ్డి - నిర్మల్, పి శివాజీ - జగిత్యాల్, ఏం రమణ-జగిత్యాల్, వెంకటి-జగిత్యాల్, లక్ష్మణరావు - జగిత్యాల్, ఏ.వెంకటరమణ - జగిత్యాల్ ఉన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మేడే స్ఫూర్తితో.. లేబర్ కోడ్ల రద్దు కోసం ఉద్యమించాలి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

139వ మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ల రద్దు కోసం పోరాడుదాం ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం బెల్లంపల్లి సింగరేణి సివిక్ విభాగం కార్యాలయ ఆవరణలో 139 మే డే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "మే డే" స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం పోరాడుదామని కార్మిక లోకానికి పిలుపు ఇచ్చారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్ అధిపతులు అంబానీ, ఆదానీ లకు ప్రజాసంపదను కట్టబెట్టెందుకే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందన్నారు. తద్వారా కార్మిక వర్గానికి మరణశాసనం విధించారని అన్నారు. అన్నదాత రైతన్న అంటూ భారత వ్యవసాయ రంగాన్ని బలిపీఠం ఎక్కిస్తున్న నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక విధానాలను నిరసించాలన్నారు .కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను, అన్యాయాన్ని ప్రశ్నిస్తే, కార్మికుల్ని, నిర్బంధిస్తుందని విమర్శించారు. కేంద్ర సర్కార్ ఫాసిస్ట్ పాలనను కొనసాగిస్తూ, ఎమర్జెన్సీని మరిపిస్తోందని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ సీసీడబ్ల్యూయూ, ఐఎఫ్టియు రీజియన్ నాయకులు న్. కృష్ణవేణి, వెంకటి, లింగన్న, శ్రీనివాస్, భాను, కొమరన్న, పద్మ, కరుణ, సునీత, పోసక్క, చంద్రకళ, అమృత పాల్గొన్నారు.



# రౌడీయిజంపై ఉక్కుపాదం

■ పద్ధతి మార్చుకోకపోతే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తాం
■ రౌడీ షీటర్లకు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ మహాజన్ హెచ్చరిక ■ పలువురికి కౌన్సెలింగ్



**ఆదిలాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో రౌడీజంపై ఉక్కుపాదం మోపు తామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చిరించారు. రౌడీలు ప్రవర్తన మార్చుకోకపోతే అణచివేస్తామన్నారు. గురువారం ఆదిలా బాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అదిలాబాద్ సబ్ డివిజ నల్ పరిధిలో రౌడీషీట్లు నమోదైన వారితో రౌడీ మేళా సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్పీ మా ట్లాడుతూ రౌడీయిజం నిర్వహిస్తే చట్టపరమైన కేసులు నమోదు చేస్తూ, అన్ని రకాలుగా అష్టదిగ్బంధనం చేస్తామ ని హెచ్చరించారు. సత్ర్పవర్తన కలిగిన వారికి రౌడీషీట్లు తొలగించి సరైన న్యా యం చేస్తామని తెలిపారు. ఎట్టి పరి స్థితుల్లోనూ ప్రజలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం, రౌడీయిజం చేయడం లాంటివి మానుకోవాలని సూచించారు. రౌడీలపై ఉన్న కేసుల వివరాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ ఆ కేసులను న్యాయస్థానాలలో శిక్ష పడేవి ధంగా కృషి చేస్తూ, బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ప్రశాంత వాతావ రణ కల్పించడానికి తన వంతు పూర్తిస్థాయిలో కృషి చేస్తూ విధులు నిర్వర్తించడం జరుగుతుందని తెలిపారు. రౌడీ షీట్‌లో ఉన్న వారందరూ మళ్ళీ తిరిగి గంజాయి, మట్కా దందా, రౌడీ ఇజం, హత్య లు, హత్యాయత్నాలు, నేరాలు, ప్రజలను బెదిరించడం, కోట్లాటలు, గొడవలు, లాంటివి మొదలుపెట్టిన వారిపై పీడీ యాక్టు నమోదుకు సైతం వెనకాడ బోనని ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో కత్తులతో పోస్టులు పెట్టడం, రెచ్చగొట్టడం, రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ ప్రజలను భయభ్రాంతులను గురి చేయడం, లాంటివి చేస్తే సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, డి సాయినాథ్, కే ఫణి ధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఆర్టీసీ కార్మికులకును మోసం చేసిన బీఆర్ఎస్'

**నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**



నష్టాల్లో ఉన్న టీజీ ఆర్టీసీని ఆదుకోవాల్సిన టీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్, అప్పటి మంత్రులు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిం దని టిఎంయు రాష్ట్ర అధ్యక్షు లు ఏఆర్ రెడ్డి ఆరోపించారు. ప్రజా రవాణా రంగంలో అత్యుత్తమ సేవలను అందిస్తున్న టీజీ ఆర్టీసీ పై అప్పుడే ప్రభుత్వం వివక్ష చూపి నష్టాలకు కారణమైందని ఆర్టీసీ కార్మికులకు రెండు పీఆర్సీలను అమలు చేయలేదని ప్రభుత్వంలో విలీనే ప్రక్రియ హామీగానే మిగిలిపోయిందని ప్రతినెల వేతనాలు కూడా సరిగ్గా ఇవ్వలేని స్థితి అప్పటి పాలకులదని గుర్తు చేశారు. ఆర్టీసీలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీఎంయూ నిరంతరంగా పోరాడుతుందని ఆర్టీసీ సంరక్షణ కార్మికుల భద్రత సమస్యల పరిష్కారం కోసం మే నెల 7 నుంచి సమ్మె నిర్వహిస్తున్నామని దీనికి కార్మికులందరు సిద్ధంగా ఉండాలన్నారు. సమ్మెపై బీఆర్ఎస్ పార్టీ స్పందించి తమ నాయకులను పిలిపించుకోవడం ఎంతవరకు సమంజసమని తాము స్వచ్ఛందంగా సమస్యల పరి ష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## మున్సిపల్ సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



**మందమర్రి, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
పట్టణ మున్సిపల్ కార్యాలయంలో గురువారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది మున్సిపల్ సిబ్బందికి ఎండల తీవ్రత పెరిగిన కారణంగా అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, డాటా ప్రాసెసింగ్ అధికారి డి శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, మెడికల్ హెల్త్ అసిస్టెంట్ బి మధుసూదన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయండి

**మంచిర్యాల, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
మేడేను విజయవంతం చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని సిపిఐ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి పౌలు అధ్యక్షతన జరిగిన ఎఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడే ఉత్సవాలను కార్మిక వర్గం ఘనంగా నిర్వహించాలని కోరారు. బ్రిటిష్ కాలం నుం చి సాధించుకున్న హక్కులను కేంద్రంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం కార్మికులకు హక్కులు లేకుండా చేస్తుం దన్నారు. కార్మికుల హక్కులను చట్ట సవరణ ద్వారా 44 చట్టాలను 4 కోడ్‌లుగా విభజించి కార్మికులకు హక్కులు లేకుండా కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవ రణ చేయడం పూర్తిగా కార్మిక వర్గం వ్యతిరేకిస్తుందన్నారు. 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని కేంద్ర




ప్రభుత్వాన్ని కోరారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనువరంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ప్రభు త్వరంగ పరిశ్రమలన్నీ ప్రభుత్వాల ఆధీనంలోనే నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. జమ్ము కాశ్మీర్ పహల్గాంలో ఉగ్ర వాదుల దాడిలో నిర్వహించిన వారికి సంతాపం తెలియ జే శారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కలిందర్ అలీ ఖాన్, మల్లేష్, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.



## నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
మే 4న జరగనున్న యూజీసీ-నీట్ పరీక్షకు సంబంధిం చి జిల్లాలో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తయ్యేలా చూ డాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులకు ఆదే శించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మం దిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ రాజార్షి షాతో పాటు అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, విద్యా, వైద్య శాఖ అధికారులు, పలువురు ప్రిన్సిపల్స్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 4వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు, నిరంతర విద్యుత్, శానిటేషన్, తరగతి గదుల శుభ్రత, బెంచీలు, బస్ సదుపాయం వంటి మౌలిక సదుపాయాలన్నీ ఈ నెల30వ తేదీ లోపు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ అశోక్, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.



## పహల్గాం మృతులకు సంతాపంగా కొవ్వొత్తులతో ర్యాలీ

**మంచిర్యాల, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
జమ్మూకశ్మీర్‌లోని పాహెల్‌గాంలో ఉగ్ర దాడి వెనుక పాక్ లాస్కరే సంస్థ హస్తం ఉన్నదని, ఆ దాడిలో చనిపోయిన వారికి మాజీ సర్పంచ్ మల్లెతుల రాజేంద్రపాణి ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు. ఉగ్రవాదుల దాడి దేశద్రోహుల చర్య అని, పాకిస్తాన్ పిరికి పందల చర్యగా ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువ-కులు సందనవేణి శ్రవణ్, రాజు, క్రాంతి, అఖిల్, శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భార్య గొంతుకోసి హత్యచేసిన భర్త

■ మెడపై కత్తితో దాడి చేసి పరారీ
■ వివాహేతర సంబంధాన్ని బయటపెట్టిందని..

**ఇచ్చోడ, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
ఓ మహిళతో పెట్టుకున్న వివాహేతర సంబంధాన్ని తన భా ర్య పసికట్టి పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వ హించి తన పరువు తీసిందనే కోపంతో భర్త.. ఆమె గొంతు కోసి హత్యచేసిన ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసు కుంది. ఇచ్చోడ సీఐ భీమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇచ్చోడ మండల కేంద్రంలోని లట్పటే మారుతికి 13 సంవ త్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన కీర్తితో వివాహం జరిగింది. మారుతి గత ఐదు సంవత్సరాల క్రితం స్థానికంగా ఒక డెయిరీ ఫామ్ నిర్వహించగా, దాని నిర్వహణకు రూ.8 లక్షల వరకు అప్పు చేశాడు. ఈ క్రమంలోనే ఓ వివాహితతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం భార్య కీర్తికి తెలిసి భర్తను నిలదీయడంతో ఇద్దరి మధ్య గొడవలు జరిగాయి. కీర్తి తన పుట్టింటికి వెళ్లగా, కొన్ని రోజు ల క్రితం పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించారు. ఒక



వైపు అప్పులు, మరోపక్క వివాహేతర సంబంధాన్ని భార్య పెద్ద మనుషులు సమక్షంలో పంచాయితీ పెట్టి తన పరువు తీసిందని భార్యపై కోపం పెంచుకున్నాడు. తన భార్యను అడ్డు తొలగించుకుంటే వేరే మహిళతో ఉండవచ్చునే ఉద్దేశం తో భార్యను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. కాగా కీర్తి గత కొన్ని రోజుల నుంచి పుట్టింట్లోనే ఉంటుంది. గురు వారం ఉదయం కీర్తి తల్లిదండ్రులు పని నిమిత్తం బయటికి వెళ్లడంతో ఇంటి పక్కన ఉన్న కుళాయి వద్దకు మంచినీళ్లు తీసుకురావడానికి వెళ్లిన కీర్తిని మారుతి వెనుక నుంచి వెళ్లి కత్తితో ఆమె మెడపై దాడి చేశాడు. తీవ్రగాయాలు కావడం తో ఆమె అపరస్మారక స్థితిలో కింద పడిపొయింది. గమ నించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్సులో ఆదిలా బాద్‌లోని రిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలి తండ్రి సూర్యకాంత్ ముండే ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని, నిందితుడు పరారీలో ఉన్నాడని సీఐ భీమేష్ పేర్కొన్నారు.

## భార్యను కడతేర్చిన భర్త

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
కుటుంబ కలహాలతో భార్యను భర్త హత్య చేసిన ఘటన కాగ జ్‌నగర్ మండలం వంజిరి గ్రామంలో జరిగింది. వంజిరి గ్రా మంలో నివాసం ఉంటున్న డోకే జయరాంకు ఇద్దరు భార్య లు. పెద్ద భార్యకు కుమార్తె ఉండగా వివాహం చేశారు. చిన్న భార్య పోచక్కకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. రాత్రి పోచక్క, జయరాం మళ్లీ గొడవపడటంతో కోపోద్రిక్తుడైన జయరాం.. పలుగుతో ఆమె తలపై బాదాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో పోచక్క అక్కడిక్కడే మృతి చెందింది.



## ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలతో కలిసి పోరాటం

నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)
కేంద్ర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చర్చించి ఆమ్ ఆద్మీ పార్టీ ద్వారా ప్రజల పక్షాన హామీల అమలుకు పోరాటం చేద్దామని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ స్థానికంగా బలోపేతం చేసి ప్రజల పక్షాన నిలబడదామని కార్యకర్తలు అందరు కూడా కష్టపడి పని చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నయీమ్ రిజ్వాన్ రవి సోఫీ ఉన్నారు.

## మిర్చి వ్యాన్ బోల్తా ముగ్గురికి గాయాలు



నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)
హైదరాబాద్ నాగపూర్ జాతీయ రహదారిపై సోను మండలంలోని కడ్తాల్ వద్ద గురువారం ఉదయం మిర్చి లోడుతో వెళ్తున్న వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఉత్తరప్రదేశ్ నుంచి హైదరాబాద్ కు మిర్చి సంచులను తీసుకెళ్తున్న వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో అందులో ప్రయాణం చేసిన ముగ్గురికి స్వల్ప గాయాలు అయినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. వారిని నిర్మల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.

## వడదెబ్బతో ఒకరి మృతి

నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)



పట్టణంలోని బ్రహ్మపురి కాలంకు చెందిన సోఫీబేగ్ (25) అనే యువకుడు గురువారం వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు రెండు రోజుల క్రితం వడదెబ్బకుగురై వాంతులు విరేచనాలు చేసుకోవడంతో నిర్మల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందు గురువారం ఉదయం మృతి చెందినట్లు వారు తెలిపారు. గల్ఫ్ దేశానికి వెళ్లి నెల రోజుల క్రితమే సొంత ఇంటికి వచ్చిన ఆయన వడదెబ్బ గురై మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొన్నాయి.

## బార్‌కు దరఖాస్తుల స్వీకరణ

బెల్లంపల్లి, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)
మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న ఒక బార్ కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు బెల్లంపల్లి ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ తెలిపారు. ఒక లక్ష రూపాయల రుసుం దరఖాస్తుతో దరఖాస్తు ఫారంను జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. 26న సాయంత్రం 5గంటల లోపు అందజేయాలన్నారు.

# పోలీస్ జాగిలం తారా మృతి



- నివాళి అర్పించిన ఎస్పీ అఖిల్ మహాజన్
- పోలీస్ జాగిలం సేవలను కొనియాడిన ఎస్పీ
- అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు

ఆదిలాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)
2013 బ్యాచ్‌కు సంబంధించిన పోలీసు జాగిలం తార గురువారం మృతి చెందగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించిన జిల్లా ఎస్పీ పోలీస్ జాగిలం తార అందించిన సేవలను దాని పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు పేలుడు పదార్థాలు కనుగొనడంలో సేవలందించి, ఈరోజు స్వర్గస్తులవడంపై ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అంతక్రియలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని పోలీసు జాగిలం తారకు శాలువా, పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. తార అందించిన సేవలకు జిల్లా ఎస్పీ సెల్యూట్ చేస్తూ తన సేవలకు సరైన గౌరవం అందించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు జాగిలం తార పేలుడు పదార్థాలను కనిపెట్టడంలో, వివిఐపి జిల్లా పర్యటన సందర్భంగా భద్రతా విషయంలో తనిఖీలు నిర్వహించడంలో జాగిలం తార విశేషమైన సేవలు అందించిందని కొనియాడారు. పోలీస్ జాగిలాలు అన్నింటికి మించి సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎండా కాలం దృష్ట్యా ప్రతి ఒక్క జాగిలానికి కూలర్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వెంకటి, మురళి, డాగ్ స్క్వాడ్ సిబ్బంది రమేష్, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.



## వాజ్‌పేయి స్ఫూర్తితో ముందుకు..



నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)
బిజెపి సీనియర్ నేత మాజీ ప్రధాని స్వర్గీయ వాజ్‌పేయి స్ఫూర్తితో భారతదేశం మరింత ముందుకు వెళ్లే విధంగా మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో బిజెపి ఆధ్వర్యంలో వాజ్‌పేయిపై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రధానిగా సామాజికవేత్తగా ఆయన చేసిన సేవలను కొనియాడిన అధ్యక్షులు దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రావుల రామనాథ్ నరసింహ రాజు, సాయి రాచకొండ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల అందజేత

మందమర్రి, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)
పట్టణంలోని అంగడి బజార్‌కు చెందిన జాడి రాంచందర్ కుటుంబానికి ఆటో కార్మిక సేవ సమితి అండగా నిలిచింది. గురువారం రాంచందర్ స్వగృహంలో సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో రాంచందర్ కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు, సేవాసమితికి అండగా ఉంటూ, సహకరిస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. సేవా సమితి వైస్ చైర్మన్లు సూరం శ్రీనివాస్, బుకాల సంతోష్ రెడ్డి, సతీష్, చొప్పరి లచ్చన్న, కోశాధికారి గోశిక ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు దుర్గం రాజమల్లు, దుర్గం రవిలు పాల్గొన్నారు.



## జిల్లా న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ



నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)
జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీవాణిని గురువారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా కోర్టులో ఆమెను కలిసిన ఎస్పీ పుష్పగుచ్ఛం అని అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఉపేందర్ రెడ్డి, రాకేష్, పోలీసులున్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం



నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)
ఈనెల 27న వరంగల్ జిల్లాలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నందున బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా సమన్వయకర్త రామ్ కిషన్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మార్గొండ రాము అన్నారు. గురువారం పట్టణంలోని వివిధ వార్డులో బీఆర్ఎస్ ప్లీనరీ సభకు కార్యకర్తల తరలింపుపై సమావేశాలు నిర్వహించి సభ యొక్క ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## బెల్లం, పటిక స్వాధీనం

తాండూర్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)
జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు గురువారం తాండూర్ ఐబీ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద మాటు వేసి తనిఖీలు నిర్వహించారు. గోలేటికి చెందిన రాజ్ కుమార్, సంజయ్ బెల్లం, పటిక రవాణా చేస్తూ పట్టుబడ్డారు. చందు పరారీలో ఉన్నట్లు తెలిపారు. 216 కిలోల బెల్లం, 30 కేజీల పటికను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కారులో మీడియాకు సంబంధించిన లోగోలు, స్టిక్కర్లు లభించగా మీడియా ముసుగులో దందా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# వేసవిలో చేపల పెంపకంపై జాగ్రత్తలు తీసుకోవాలి

మంచిర్యాల జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్. అవినాష్

మంచిర్యాల, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)
వేసవి వాతావరణ పరిస్థితులలో చేపల పెంపకంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్. అవినాష్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు చేపల పెంపకాన్ని ప్రభావితం చేస్తాయని, జలాశయాలలో నీటి మట్టము క్రమేపి తగ్గుతుందని, ఈ విషయమై మత్స్యకారుల సంఘాలు, సభ్యులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. సంఘం పరిధిలో చెరువులు, కుంటలలో నీటి మట్టం తగ్గిన ఎడల త్వరగా చేపలు పట్టుకోవాలని, 2024-25 సంవత్సరానికి గాను లీసు (చెరువు రకం) చెల్లించి చేపలు పట్టుబడి చేయాలని తెలిపారు. జిల్లాలో అధికంగా వర్షాధార చెరువులు, కుంటలు ఉన్నాయని, చెరువులోని నీటి నాణ్యత, లోతు, విస్తీర్ణం, చేపల కదలికలు ప్రతి రోజు గమనించాలని, కొన్ని చేపలను పట్టి పెరుగుదల, రంగు, తోక, రెక్కల స్వభావము ఇతర లక్షణాలను పరిశీలించాలని, తేడా ఉన్నట్లయితే మత్స్యశాఖ అధికారి సలహాలు, సూచనలు తీసుకొని నివారణ, నియంత్రణ చర్యలు చేపట్టి ఆర్థిక నష్టాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఉదయం సమయంలో చెరువు పైభాగంలో చేపలు నోరు తెరుచుకొని తిరుగుతుంటే ప్రాణవాయువు కొరత ఉందని తెలుసుకొని చెరువులో నీరు పెట్టడం, పెద్దగా పెరిగిన చేపలను పట్టి విక్రయించాలని, తద్వారా చేపల సాంద్రత తగ్గడం వలన ప్రాణవాయువు కొరతను అధిగమించవచ్చని తెలిపారు. చెరువులో నీటి నాణ్యత తగ్గినప్పుడు సున్నాన్ని ఒక హెక్టారుకు 100 నుండి 250 కేజీల వరకు చల్లడంతో నాణ్యతతో పాటు ప్రాణవాయువు శాతం పెరిగి ఉదని సూచిక అదుపులో ఉంటుందని తెలిపారు. చెరువులో కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, లేకపోతే రాత్రి సమయంలో అవి విడుదల చేసే కార్బన్-డై-ఆక్సైడ్ కారణంగా ప్రాణవాయువు కొరత ఏర్పడి చేపలు చనిపోయే ప్రమాదం ఉంటుందని, ఈ సందర్భంలో విషం కలిపారనే అపోహలను నమ్మకుండా నిజనిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. వ్యాధితో చేపలు చనిపోయిన వెంటనే వాటిని నీటి నుండి తొలగించి చెరువుకు దూరంగా కాల్చివేయాలని / భూమిలో పూడ్చి వేయాలని, వెంటనే సున్నాన్ని ఒక హెక్టారుకు 100 నుండి 250 కేజీల మోతాదులో చల్లాలని, ఇంకా అదుపులోకి రాకుంటే నీటి నాణ్యత పెంచే రసాయనాలు బి.కె.సి. (బెంజాల్ కొలియం క్లోరైడ్)ను ఒక హెక్టారుకు ఒక లీటర్ చొప్పున నీటిలో కలిపి చెరువులో చల్లాలని, అయినప్పటికీ మార్పు లేకపోతే ఆంటీ బయోటిక్ మందులను సూచించిన మోతాదులో మేతతో పాటు కలిపి ఇవ్వాలని తెలిపారు. నీటిలో ప్రాణవాయువు పెంపొందించేదుకు చెరువులోని నీటిని మోటార్ల ద్వారా రీసైక్లింగ్ చేసుకున్న ఎడల విష వాయువులు తగ్గి ప్రాణవాయువు శాతం పెరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మత్స్యశాఖ సంఘం పరిధిలోని 368 చెరువులు, కుంటలలో చేపల రక్షణకు సూచనలు పాటించి రాబడి పొందాలని తెలిపారు.



## గంజాయి స్వాధీనం ఇద్దరిపై కేసు నమోదు

**ఇచ్చోడ, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
గురువారం నమ్మదగిన సమాచారం మేరకు మండల కేంద్రంలోని సిరిచెల్మ రోడ్డులోని అయ్యప్ప గుడికి వెళ్లే దారిలో రైడ్ చేయగా ఇద్దరు వ్యక్తులు గంజాయి తొ పట్టు బడ్డారు. వారిని విచారించగ మొదటి వ్యక్తి ముఖ రా (బి)గ్రామానికి చెందిన జూనైద్ బాబూఖాన్ అని అతనికి త్రాగడానికి మరియు వేరే వ్యక్తులకు అమ్మ డానికి గంజాయి కావాలనగా రెండవ వ్యక్తి అయినా కుడిమెట జంగు లోబాజీ మన్కుగూడ తన ఇంటి వద్ద పండించిన గంజాయి మొక్కల నుండి తీసిన గంజాయి ని జూనైద్ కు అమ్ముతుండగా పట్టుకోవడం జరిగింది. వారి వద్ద నుండి 200 గ్రాములు గంజాయి ని సీజ్ చేసి కేసు నమోదు చేసి కస్టడీకి తీసుకోవడం జరిగిందని ఎస్సై తిరుపతి తెలిపారు.

## బాధితులకు అండగా ఉంటాం



**నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
అనుకోని కారణాల వల్ల అనారోగ్యం పాలై మృతి చెందిన కుటుంబాలతో పాటు ఆర్థికంగా నష్టపోయిన కు టుంబాలకు ఆదుకునేందుకు అండగా ఉంటామని డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు భరోసా ఇచ్చారు. గురువారం నిర్మల్ పట్టణంలోని కోరన్నపేటకు చెందిన రాజుశంకర్ వడదెబ్బతో మృతితే చందగా వారి కుటుంబాలను పరామర్శించారు. అలాగే సారంగపూర్ మండలంలోని కౌట్ల హకర్ పెల్లి సారంగాపూర్ దాని తదితర గ్రామాల్లో ఆసుపత్రిలో చికిత్స పొందిన కుటుంబాలతో పాటు మరణించిన కుటుంబ సభ్యుల ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది పార్టీ నాయకులు చిన్ను నల్లూరి పోశెట్టి రాజేశ్వర్ నరసయ్య గాజుల రవి తదితరులు ఉన్నారు.

## వణికిస్తున్న వరుస చోరీలు

**నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో వరుస చోరీలు పట్టణ వాసులను వణికిస్తున్నాయి. దొంగల ముఠా సభ్యులు జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు ఏదో ఒకచోట దొంగతనాలకు పాల్పడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. గురువారం కడెం మండల కేంద్రంలో నాలం రామక్క రాజు ఇండ లో స్థానాలు పగలగొట్టి రెండు తులాల బంగారం 10 తులాల వెండి నగదును దూసుకెల్లగా వారం రోజుల్లో లక్ష్మణ చందా సారంగాపూర్ బాసర బైంసా లోకేశ్వరం తదితర ప్రాంతాల్లో దూకుడు దొంగలు మహిళల నుంచి గొలుసులు లేకపోవడం నిర్మల్ పట్టణంలో బ్యాంకు వద్ద కాపు కాసి నగ్ది ఎత్తుకెళ్లగడం తాళాలు ఉన్న ఇండ్ల లో దొంగతనాలు పాల్పడడంతో పోలీసులు నియంత్ర చర్యలు చేపట్టినమని చెబుతున్నా ఫలితాలు ఇవ్వడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- కేసుల ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తి చేయాలి**
**- ఆసిఫాబాద్ ఎస్పీ డీవీ శ్రీనివాసరావు**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
పోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగ తిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు అన్నారు. గురువారం పోలీస్ హెడ్ క్వార్టర్‌లో నిర్వహించిన నెలవారు నేర సమీక్షా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పోలీసులు తమ విధుల పట్ల అత్యంత బాధ్యతలో పని చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గం జాయి, జూదం, పీడీయస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ పశువుల రవాణా, నకిలీ పత్తి విత్తనాల సరఫరా లాంటి వాటిపై ప్రత్యే క దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నేర పరిశోధనలో టెక్నాలజీ ఉపయోగిస్తూ క్వాలిటీతో పాటు పారదర్శకత ఉండేలా చూడాలన్నారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉంటూ ప్రజలలో ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం విధులులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, కానిస్టేబుల్స్‌కి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఆర్.ప్రభాకర రావు, ఆసిఫాబాద్ ఎ.ఎస్.పి చిత్త రంజన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, డిసిఆర్బి



ఇన్స్పెక్టర్ శ్రీధర్, జిల్లాలోని సీఐలు, ఆర్.ఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులను రాజీ పద్ధతుల్లో పరిష్కరించుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి**



**నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
చెక్ బౌన్స్ కేసులను రాజీ పద్ధతుల్లో పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి అన్నారు. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బ్యాంకు అధికారులతో చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని బ్యాంకులు, చిట్ ఫండ్స్ లలో నమోదై, పెండింగ్ లో ఉన్న చెక్ బౌన్స్ కేసులను పరస్పర రాజీ మార్గాన పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ జిఎం సుబ్బారావు సేవలు మరువలేనివి




**మందమర్రి, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
సింగరేణిలో సుదీర్ఘకాలం సేవలందించిన కార్పొరేట్ మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ జిఎం మల్లెల సుబ్బారావు అందించిన సేవలు మరువలేనివని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జి దేవేందర్ కొనియాడారు. ఏప్రిల్ 30న పదవీ విరమణ పొందబోతున్న కార్పొరేట్ జిఎం (ఎంపీ) సుబ్బారావు గురువారం ఏరియాలో పర్యటించగా, ఏరియా జిఎం కార్యాలయంలో ఆయనను ఏరియా జిఎం జి దేవేందర్, ఏరియా ఉన్నత అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను, మొక్కను అందజేశారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని తెలిపారు. పదవి విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్పొరేట్ జిఎం సుబ్బారావు సింగరేణికి 42 సంవత్సరాల సుదీర్ఘకాలం సేవలందించారని, ఆయన సింగరేణిలోని అన్ని ఏరియాలలో చాలా అనుభవం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా రక్షణాధికారి ఎం రవీందర్, ఐఇడి డిజిఎం రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా




**మంచిర్యాల, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
అంగన్‌వాడీ టీచర్స్, హెల్ప ర్స్, మినీ టీచర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ న స్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ఆద్వర్యంలో గురువారం ధర్నా చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయ ఏవో సంతోష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల విపరీతంగా ఉన్నందున అంగన్ వాడీ కేంద్రాలకు మే మొత్తం సెలవు ప్రకటించాలన్నారు. ఇది వరకు ములుగు పర్యటన సందర్భంగా మంత్రి సీతక్క మే నెలంతా సెలవు ఇస్తామని హామీ ఇచ్చారని, మే నెల దగ్గర పడుతున్నప్ప టికీ ఏలాంటి ఆదేశాలు ప్రభుత్వం నుంచి రాలేదన్నారు. యూని యన్ జిల్లా అధ్యక్షురాలు భానుమతి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, నాయకులు దాసరి రాజేశ్వరి, సవిత, విరోనిక, అనురాధ, పద్మ, ప్రవీణ, శారద, సుగుణ, వెంకన్న, శేఖర్ అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.క




### గ్రామ పాలన అధికారుల నియామకంతో

## భూ సమస్యలకు సత్వర పరిష్కారం

**నర్సాపూర్ (జి) భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు విస్తృతంగా కొనసాగుతున్నాయి. గురువారం నర్సాపూర్. జి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజలకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలు సులువుగా పరిష్కరించేందుకు వీలుగా నూతన భూభారతి చట్టం రూపొందించబడిందని తెలిపారు. గ్రామాల్లో గ్రామ పాలన అధికారులను నియమించడం ద్వారా, ప్రజల భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. ఎంతోమంది అనుభవజ్ఞులైన అధికారులు, భూ చట్టాల నిపుణులు, న్యాయ నిపుణులు రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకొని, ఎన్నో రాష్ట్రాల భూ చట్టాలను పరిశీలించిన తర్వాత సమగ్ర భూభారతి చట్టాన్ని రూపొందించారని తెలిపారు. నూతన భారతి చట్టం అమలుతో తహసీల్దార్ స్థాయిలోనే ఎన్నో భూ సమస్యలు పరిష్కారం అవుతాయి అని అన్నారు. అన్ని భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి నిర్ణీత గడువును విధించారని తెలిపారు. సాదా బైనామా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి రాబోతుందని అన్నారు. భవిష్యత్తులో ఎటువంటి భూ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకై రైతుల పట్టాదారు పాసుపుస్తకం లో వారి భూములకు సంబంధించి వివరాలను మ్యాపింగ్ రూపంలో పొందుపరుస్తారన్నారు. సమావేశంలో భాగంగా రైతుల ఎదుర్కొంటున్న పలు భూ సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూభారతి చట్టం ద్వారా అన్ని భూ సమస్యల పరిష్కారం లభిస్తుందని వారికి హామీ ఇచ్చారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్‌కిషోర్ కుమార్ తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో పుష్పలత, మండల ప్రత్యేక అధికారి అంజి ప్రసాద్, రైతులు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భూభారతితో రైతులకు మేలు

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం కెరమెరి మండలం కేస్లగూడ గ్రామంలోని రైతు వేదికలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టం లో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. భూమి అనేది ఒక రైతు



జీవితానికి చాలా పెద్ద ఆధారమని, ముఖ్యంగా భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ చాలా కీలకమైనదని అన్నారు. రైతుకు అన్యాయం జరిగితే అప్పిల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చుని, ఆర్డీవో, జిల్లా కలెక్టర్, సిసిఎల్ఏ స్థాయిలలో అప్పీలు చేసు కోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలావరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూ భారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దాన దస్తావేజులు, విరాసత్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, విఆర్ఓ/ వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వాటిని తొలగించడం ద్వారా గ్రామాలలో సమస్యలపై సమాచారం లేదని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాల పట్ల అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, తహసీల్దార్ దత్తు ప్రసాద్ పాల్గొన్నారు.



# రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి

**దండేపల్లి, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్య మైన ధాన్యం తీసుక వచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి (డీఆర్డీఏ) కిషన్ సూచించారు. దండేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ధాన్యం కుప్పలను పరిశీలించారు. లక్ష్మీకాం తపూ ర్‌లో మార్కెట్ కమిటీ ఛైర్మన్ దాసరి ప్రేమ్‌చందుతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇ బ్బందులు లేకుండా చూడాలన్నారు. రైతులు దళారులను ఆశ్రయించొద్దన్నారు. దండేపల్లిలో మొక్కజొన్న కేంద్రాన్ని పరిశీలించారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జేఆర్ ప్రసాద్, ఐకేపీ ఏపిఎం భూపతి బ్రహ్మయ్య, సీసీలు తిరుపతిగౌడ్, సురేందర్, వివోఏలు, గ్రామైఖ్య సంఘాల లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

బాల్య వివాహరహిత జిల్లాగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని జాతీయ బాలల హక్కుల కమిషన్ సభ్యులు సూచిం చారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కి జిల్లా సంక్షేమాశాఖ అధికారి భాస్కర్, డీసీపీవో మహేష్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా జిల్లా లో బాల్య వివాహాల నిర్మూలన గురించి తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా బాల్య వివాహాలు జరగకుండా పకడ్బందీ చర్యలతో పాటు ఎటువంటి ఉపేక్ష ణ లేకుండా, మొదటి జ్యుడీషియల్ ఇంజెక్షన్ ఆర్డర్స్ జారీ చేసి,




సంబం ధిత పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచే స్తూ బాల్య వివాహాల నిర్మూలకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత శాఖల అధికా రులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించుకున్న వారికి సన్మానం




**నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

ఆమోదం పొందిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు, క్రమబద్ధీకరణ రుసుమును చెల్లించి తమ దరఖాస్తులను రెగ్యులరైజ్ చేసుకున్న జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతానికి చెందిన పలువురిని జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ తో కలిసి వారిని శాలువాలతో సన్మానించారు. వారికి శపుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు అందరికీ వీరు ఆదర్శమని తెలిపారు. ఈ నెలాఖరుతో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25 శాతం రాయితీ ముగుస్తుందని అన్నారు. కావున ఆమోదం పొందిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ దరఖాస్తులను క్రమబద్ధీకరించుకోవాలని ఆయన సూచించారు.



# పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు

**ఇచ్చోడ, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండలంలోని గుబ్బ గ్రామంలో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు పశు వైద్యులు డా. చంద్రశేఖర్ గురువారం తెలిపారు. పశువుల యజమానులు తప్పకుండా తమ పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరావుతో పాటు గ్రామస్థులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రయాణికురాలికి సర్టిఫికెట్లు అందజేత

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

అసిఫాబాద్ డిపోకు చెందిన బస్సు (కౌటాల నుండి హైదరాబాద్ వెళ్తున్న రూట్)లో ప్రయాణించిన ఓ మహిళా ప్రయాణికురాలు తన ఒరిజినల్ సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్‌ను బస్సులోనే మర్చిపోయారు. హైదరాబాద్‌లో బస్సు దిగిన అనంతరం ఆమె తన కీలకమైన డాక్యుమెంట్లు మిస్సయ్యాయని గుర్తించి, వెంటనే బస్సు నంబర్, డ్రైవర్ వివరాలు సేకరించి ఆయన్ను సంప్రదించారు. బస్సు డ్రైవర్ గొప్ప నైతికతను ప్రదర్శిస్తూ, ఆడాక్యుమెంట్లను సురక్షితంగా భద్రపరిచి ఆమెకు తిరిగి అందజేశారు. ఈ సంఘటన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సిబ్బందిలోని నిబద్ధత, నిజాయితీ, బాధ్యతను స్పష్టంగా సూచిస్తోంది. డ్రైవర్ గారి ఈ మంచితనాన్ని ప్రయాణికురాలు ప్రాథమికంగా గుర్తించి, ఆయనకు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# భూ భారతి చట్టాన్ని ప్రతీ రైతు తెలుసుకోవాలి

**కన్నెపల్లి, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్‌వోఆర్ చట్టం గురించి ప్రతి రైతు తెలుసుకోవాలని కలెక్టర్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కన్నెపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి నూతన ఆర్‌వోఆర్ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు అదనపు కలెక్టర్ మోతిలాల్, బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంలోని ప్రతి అంశాన్ని, హక్కును ప్రతి రైతు పూర్తిగా తెలుసుకోవాలన్నారు. ఈ చట్టంలో హక్కులు, రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించారని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేస్తామన్నారు. సాదాబైనామా దరఖాస్తులకు కూడా పరిష్కారం ఉంటుందన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో సదస్సులు నిర్వహించి రైతులకు, ప్రజలకు అవగా హన కల్పిస్తామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దరఖాస్తులు స్వీకరించి సర్వే ప్రక్రియలో సంబంధిత సర్వే యర్లు, ఇతర అధికారుల నియామకంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి




స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపటామని, రైతులకు పట్టా భూమి,లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్ర భుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామ న్నా రు. టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొన సాగుతున్న కేసులను మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరిస్తామన్నారు. తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఏవో సాయి ప్రశాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగరావు పాల్గొన్నారు.

# తాత్కాలికంగా జొన్నల కొనుగోళ్లు నిలిపివేత

**బోథ్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జొన్నలు అధిక మొత్తంలో నిల్వ ఉండడం వలస శుక్ర, శనివారాలు జొన్నల కొనుగోళ్లు తాత్కాలి కంగా నిలిపివేయడం జరుగుతుందని గురువారం సీఈ వో గోలి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మరలా తిరిగి సోమవారం నుండి షెడ్యూల్ ప్రకారం యధావిధిగా జొన్నల కొనుగోళ్లు చేయబడును. కావున రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని అన్నారు.

# వారసంతలో అంబలి పంపిణీ

**బెజ్జూర్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండలం సలుగుపల్లి వారాంతపు సం తలో గురువారం సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అంబలి పంపిణీ చేశారు. వారాంతపు సంతకు వచ్చే ప్రజలకు వేడి నుండి తట్టుకునేందుకు అంబలి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం లంబడిగూడ గ్రామంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# సమావేశాన్ని విజయవంతం చేయాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు కోరారు. ఈనెల 27 ఉదయం 10.30లకు జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిలుగా స్టేట్ లైబ్రరీ చైర్మన్ ప్రొఫెసర్ రియాజ్, నర్సయ్య హాజరు అవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్-టి నియోజకవర్గ నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు.










# ఉగ్రదాడిని నిరసిస్తూ
# ఉమ్మడి జిల్లాలో కొవ్వొత్తులర్యాలీ

- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు
- పహల్గాం మృతులకు ఘన నివాళి..
- కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ముక్తకంఠంతో ఖండించిన వివిధ సంఘాలు, పార్టీలు
- ఉగ్రవాదులను గుర్తించి కఠిన శిక్ష విధించాలని డిమాండ్
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు

**కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని వివిధ సంఘాలు, పార్టీలు ముక్తకంఠంతో ఖండించాయి. గురువారం జిల్లా వ్యాప్తంగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి, మౌనం పాటించి అమరులకు నివాళు లర్పించారు. ఉగ్రవాదులను గుర్తించి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.**

**ఇచ్చోడలో వీడీసీ, హిందూ సంఘాల ఆధ్వర్యంలో..**

**ఇచ్చోడ :** మండల కేంద్రంలో కాశ్మీర్‌లోని పహ్లగావ్‌లో జరిగిన దుర్ఘటనకు నిరసనగా విడిసి మరియు హిందూ సంఘాల ఆధ్వర్యంలో తీవ్రవాదుల చేతులలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని సిరిచెల్మ చౌరస్తా దగ్గర నుండి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ గా వచ్చి తీవ్రవాదులను వెంటనే పట్టుకోవాలని...ఇలాంటి సంఘటనలు జరగకుండా దేశ ప్రధాన మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షుడు పెర్మాండ్ల నారాయణ ,ప్రధాన కార్యదర్శి రేణికుంట సురేష్, అంబేకర్ పాండు రంగ్,మాజీ ఎంపీటీసీ నిమ్మల శివ కుమార్ రెడ్డి , బీజేపీ సీనియర్ నాయకులు గుమ్మడి భీం రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు టెహ్రే రమేష్,సనాతన హిందూ ధర్మ సేవా సమితి సభ్యులు మౌళి,గీత్తే నాందేవ్, ఉత్తర్వర్ నాగేందర్,ప్రముఖ ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాత్లే శ్రీధర్, యువకులు ముక్కా శ్రీనివాస్, డికొండ మహేష్,కరణ్ సింగ్,ఉమాకంత్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విధుల బహిష్కరణ..**

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

జమ్మూకాశ్మీర్ లోని పహల్గావ్‌లో మంగళవారం అమాయక పర్యాటకులపై పాకిస్తాన్ తీవ్రవాదులు చేసిన పాశవిక ఉగ్రదాడికి నిరసనగా న్యాయవాదులు గురువారం కోర్ట్ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న మాట్లాడుతూ.... పాకిస్థాన్ ఉగ్రవాదులను తీవ్రంగా శిక్షించి, భారతదేశం ధీటైన సమాధానం ఇస్తుందని ఇలాంటి దాడులను భారతదేశం సహించబోదని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జెనరల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్, మాజీ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షుడు నళినీకాంత్, పద్మ, సంతోష్,రెడ్డిమల్ల ప్రకాశం, తిప్పని రవికుమార్, అక్కల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

**న్యాయవాదులు విధులు బహిష్కరణ...**

**బెల్లంపల్లి :** జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. గురువారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నల్ల బ్యాడ్జీలతో కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. ఉగ్రవాదుల దాడిలో మృతులకు న్యాయవాదులు తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి చేను రవికుమార్, సీనియర్ న్యాయవాదులు గోపి కిషర్ సింగ్, ఎల్ రాము, పసుల సురేష్, అశోక్,సంగతి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జూర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ...**

**బెజ్జూర్ :** మండలంలోని కృష్ణపల్లి, బెజ్జూర్, ఏటిగూడ, ఇందిరిగాం తదితర గ్రామాల యువకులు, నాయకులు కొవ్వొత్తుల ర్యాలీతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాత్రికులపై పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడి జరపడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సామల తిరుపతి, ఇప్పకాల శంకర్, రవి తలండి రాములు, తొర్రెం జలపతి, నీ కాడి రమేష్, కనికుంట్ల శ్రీనివాస్, జర్రిగల శ్రీనివాస్, మిరియాల వెంకటరమణ ,దేవనపల్లి నరేందర్, నీకాడి రమేష్ ఆయా గ్రామాల నాయకులు,యువకులు పాల్గొన్నారు.

**నివాళులు అర్పించిన ఎమ్మెల్యే హరీష్ బాబు...**

**కాగజ్‌నగర్ :** ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు ప్రార్థించారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని పూర్తి స్థాయిలో మట్టుబెట్టి ఆక్రమిత కాశ్మీర్‌ను భారతదేశం స్వాధీనం చేసుకున్న రోజే ఉగ్రవాద అంతమవుతుందన్నారు.

**మతోన్మాదులను కఠినంగా శిక్షించాలి...**

**మంచిర్యాల :** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పహల్గాం యాత్రికులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి వారి మరణానికి కారకులైన మతి లేని మతోన్మాదుల పిచ మనచాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిఎస్పి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు.











# బియ్యం మాఫియా సైలెంట్

- సత్ఫలితాలు ఇస్తున్న 'సన్నబియ్యం'
- ఐదు రోజుల్లోనే దుకాణాలన్నీ ఖాళీ!
- మధ్యతరగతి వారికి ఆపన్న హస్తం
- రేషన్ షాపుల్లో 95 శాతం రేషన్ పంపిణీ
- బియ్యం ఖర్చు తగ్గడంతో ఊపిరి పీల్చుకున్న సామాన్య ప్రజలు
- ఒక్క కేసు నమోదు కాలేదు

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఉమ్మడి జిల్లాలో సన్న బియ్యం పథకం సత్ఫలితాలు ఇస్తోంది. సన్న బియ్యంతో ఐదు రోజుల్లోనే రేషన్ దుకాణాలు మొత్తం ఖాళీ అయ్యాయి. దీంతో అధికారులతో పాటుగా నాయకులు సైతం ఊపిరి పీల్చుకు న్నారు.

**పల్లెల్లో ప్రశాంతం..**

దొడ్డు బియ్యం తీసుకునే రోజుల్లో బియ్యం కొనే వారు తెల్లవారితే చాలు... బియ్యం కొంటాం... నూకలు కొంటాం.. అంటూ ఆటోల్లో వచ్చేవారు.. వీరిని పట్టుకోవడానికి పోలీసులు, విజిలెన్స్ వారు వచ్చేవారు.. కొన్ని చోట్ల ముఠా తగాదాలు కూడా జరిగేవి... ప్రస్తుతం అమ్మేవారు, కొనేవారు లేక గ్రామాలు, పట్టణాలు ప్రశాంతంగా ఉన్నాయి. మధ్య తరగతి వారికి అపన్న హస్తం సన్న బియ్యం పథకం మధ్యతరగతి వారికి ఆపన్న హస్తం అందించడమే కాకుండా వారి జీవన శైలిలో సైతం మార్పు తెచ్చిందని అంటున్నారు. గతంలో సన్న బియ్యం కొనాలంటే, 30 కిలోలకు రూ.1500 నుండి 2వేల వరకు ఖర్చు చేసేవారు. ప్రస్తుతం ఈ ఖర్చు తగ్గడంతో వారి పిల్లలను మంచి పాఠశాలలో గానీ, లేదా ఈడబ్బులు మిగిల్చుకొని ఏదైనా విలాసవంతమైన వస్తువు గానీ కొనుక్కోవడానికి ప్రణాళిక చేసుకుంటున్నామని కొందరు మహిళలు 'ప్రభాత సమాచారం'తో తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ పథకంతో పాటుగా మహిళకు రూ.2500 పథకం ఇస్తే తమ జీవితాలు మొత్తం మారిపోయే అవకాశం ఉందని వారు తెలిపారు.

**ఒక్క కేసు నమోదు కాలేదు..**

ఉమ్మడి జిల్లాలో గతంలో బియ్యం మాఫియాపై ప్రతీ రోజు పదుల సంఖ్యలో కేసులు నమోదు అయ్యేవి. ప్రస్తుతం సన్న బియ్యం పథకం మొదలైనప్పటి నుండి జిల్లాలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదని అధికారులు అంటున్నారు.

# కళాశాల భవనం పై నుండి దూకి.. డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

**మంచిర్యాల, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో భవనం పై నుండి దూకి గురువారం ఆత్యహత్యా యత్నానికి పాల్పడిన డిగ్రీ విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. మరికొన్ని రోజుల్లో విద్యా సంవత్సరం ముగుస్తుండగా.. ఈ ఘటన సంభవించడం తల్లిదండ్రులను తీవ్ర విషాదానికి గురి చేసింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్‌లో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో జంగపల్లి లక్ష్మి ప్రసన్న (20) డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. గురువారం ఉదయం లక్ష్మి ప్రసన్న అదే కళాశాల భవనంపై నుండి దూకింది. గమనించిన హాస్టల్ సిబ్బంది రక్తపు మడుగులో కూరుకుపోయిన లక్ష్మి ప్రసన్నను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూనే ఆమె ప్రాణాలు కోల్పోయారు.

**సిబ్బంది దూషణతోనే మనస్తాపం...**

డిగ్రీ విద్యార్థిని లక్ష్మి ప్రసన్న కళాశాల సిబ్బంది దూషించడంతోనే మనస్తాపానికి గురై ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బుధవారం రాత్రి కళాశాల సిబ్బంది విద్యార్థినులను తీవ్రంగా దుర్భాషలాడినట్లు తెలియ వచ్చింది. ఈ క్రమంలోనే లక్ష్మి ప్రసన్న మనస్తాపం చెంది ఉంటుందని తెలుస్తోంది. తోటి విద్యార్థులతో అప్పటి దాకా కలివిడిగానే ఉన్న ఆమె ఉన్నట్టుండి ఆత్మహత్యా యత్నానికి పాల్పడడం సంచలనం రేపింది. కాగా భీమిని మండలం జగ్గయ్య పేట గ్రామంలో ఉంటున్న లక్ష్మి ప్రసన్న తండ్రి గోపాల్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విద్యార్థిని లక్ష్మి ప్రసన్న భౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలిస్తుండగా విద్యార్థి సంఘాల నాయకులకు, పోలీసులుకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**క్రిమినల్ కేసుకు పీడీఎస్ యూ డిమాండ్..**

విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న మృతికి కారణమైన సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, వాచ్ మెన్, సిబ్బంది పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని విద్యార్థి సంఘమైన పీడీఎస్ యూ డిమాండ్ చేసింది. ఈ ఘటన పై జిల్లా కలెక్టర్‌తో విచారణ జరిపించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు వెళదామంటే కళాశాల లోపలికి అనుమతులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన వాపోయారు. అయితే విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్ చేసి మాత్రం 'మీ అమ్మాయి బాత్రూంలో పడింది.. ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చాం' అని చెప్పడం అనుమానాస్పదంగా ఉందని చెప్పారు. బాత్రూంలో పడితే చనిపోయేంత పరిస్థితి ఎందుకు ఉంటుందని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఇంత జరిగిన కూడా సంబంధిత అధికారులు ఆర్‌సి, జోనల్ అధికారి, కలెక్టర్ ఇప్పటివరకు స్పందించకపోవడం చాలా బాధాకరమని శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దీనిపై విచారణ జరిపి సంబంధిత కళాశాల సిబ్బంది, ప్రిన్సిపాల్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, మృతురాలి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,25 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు.









# 'ఫల'హారం

## వేసవి తాపానికి చల్ల ఔషధాలు

భానుడు భగ్గుమంటున్నాడు.. రోజు రోజుకూ ఎండ తీవ్రత అధికమవుతోంది.. ప్రజలు బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు.. కానీ వెళ్లక తప్పదు.. దీంతో ఎండదెబ్బ తగిలి నీరసపడడం.. వడదెబ్బ తగలడం.. వాంతులు, విరేచనాలు సోకుతాయి.. దీనివల్ల శరీరంలోని లవణాలు కోల్పోయి అస్వస్థతకు గురవుతారు.. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ఘనాహారం కంటే పండ్లు, పండ్ల రసాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల వేసవి వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. పండ్లలో మాంసకృతులు, పిండి పదార్థాలు విటమిన్లు మాత్రమే కాక కాల్షియం, మెగ్నీషియం, సోడియం, పొటాషియం, ఇనములాంటి పోషకాలు ఉంటాయి... వేసవి కాలంలో లభించే పండ్లు.. వాటిలో ఉండే పోషక విలువల గురించి ప్రత్యేక కథనం.

### ఆలోచన శక్తికి యాపిల్..



యాపిల్‌లో నీరూ 85.4 శాతం, కాల్షియం 0.01, పిండి పదార్థాలు 9.5 ఉంటాయి. యాపిల్‌లో ఉండే ఇనుము, భాస్వరం మెదడుకు, శరీరానికి బలాన్ని ఇస్తుంది. శరీరం నీరసంగా మారితే యాపిల్ వెంటనే శక్తిని ఇస్తుంది.

### పండ్లలో రారాజు మామిడి..



మామిడిలో పిండి పదార్థాలు 12 గ్రాములు, కాల్షియం 17, మాంసకృతులు 0.6, పాస్ఫరస్ 20, కొవ్వు పదార్థాలు 0.1, ఇనుము 0.8, విటమిన్ 'ఎ' 4,800 నుంచి 22,550 వరకు ఉంటాయి. మలబద్ధకం నివారణతో పాటు కాలేయం, పేగులు చురుకుగా పని చేస్తాయి.

### వేసవి దాహానికి బోండం..



వేసవిలో వేడిని తగ్గించడానికి కొబ్బరి బోండం ఎంతో ఉపయోగపడుతుంది. కొబ్బరి నీళ్లలో చక్కెర శాతం ఎక్కువగా ఉండడం వల్ల శరీరానికి శక్తినిస్తుంది. వేసవిలో వీటిని తాగడం మంచిది.

### దాహార్తిని తీర్చే పుచ్చకాయ..



పుచ్చకాయలు వేసవి దాహాన్ని తీర్చుతాయి. నీరు అధికశాతం ఉండడంతో పాటు కాల్షియం, ఇనుము, సల్ఫర్, కాపర్ ఎక్కువగా ఉంటాయి. రక్తహీనతను తగ్గించడంతోపాటు మలబద్ధకాన్ని కూడా దూరం చేస్తుంది. కడుపులో మంట, మూత్ర సంబంధ వ్యాధులకు మంచిది.

### ఆరోగ్యానికి ద్రాక్ష..



పండ్లలో ద్రాక్షకు ప్రత్యేకత ఉంది. దీనిలో విటమిన్లు, కాల్షియం, సోడియం, పొటాషియం, నీరు 88.5 శాతం, పాస్ఫరస్ 0.02, పిండి పదార్థాలు 10.2 ఉంటాయి. శరీరంలో నీటి శాతాన్ని పెంచి అలసట లేకుండా చేస్తుంది.

### తేలికగా జీర్ణానికి దానిమ్మ..



దానిమ్మ పండు తేలిగ్గా జీర్ణమవుతుంది. పండులో నీరు 78 శాతం, విటమిన్ సి 16 ఎంజీ, పిండి పదార్థాలు 14.5, కాల్షియం 0.01, మాంసకృతులు 1.7, పాస్ఫరస్ 0.7, ఇనుము 0.03ఎంజీ, విటమిన్ బి 10 ఎంజీ ఉంటుంది. జ్వర పీడితులకు దానిమ్మ ఎంతో మేలు చేస్తుంది.



### గ్యాస్‌ను దూరం చేసే పైనాపిల్..



పొట్టలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌ను దూరం చేయడంతోపాటు గుండె బలాన్ని, మూత్రం సాఫీగా ఉండేలాగా పైనాపిల్ చూస్తుంది. పేగుల్లోని క్రిములను నాశనం చేస్తుంది. పైనాపిల్‌లో నీరు 86.5 శాతం, విటమిన్ 'సి', విటమిన్ 'ఎ', విటమిన్ 'బి', చక్కెర ఉంటాయి.

### చల్లదనానికి తర్బూజా..



వేసవిలో చల్లదనాన్ని తర్బూజా ఇస్తుంది. తర్బూజాలో నీరు 95.9 శాతం, కాల్షి యం, పిండి పదార్థాలు, పాస్ఫరస్, మాంసకృతులు, ఇనుము, సోడియం ఉంటాయి.
ఒంట్లో వేడిని తీసి వేయడంతో పాటు మూత్ర, చర్మ సంబంధ వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుంది.








## ప్రభాస్ సినిమా వల్లే 'రెట్రో' ఛాన్స్..!

టాలీవుడ్‌లో దాదాపు అందరు స్టార్ హీరోల సినిమాల్లో నటించడం ద్వారా టాప్ స్టార్ హీరోయిన్‌గా కొన్నాళ్లు వెలుగు వెలిగిన పూజా హెగ్డే ఒక్కసారిగా ఆఫర్లు కోల్పోయింది. తెలుగులో ఈమె నటించిన సినిమాలు బ్యాక్ టు బ్యాక్ నిరాశ పరచడంతో పాటు, అందరు హీరోలతో సినిమాల్లో నటించడంతో స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దాదాపుగా కరువు అయ్యాయి. దాంతో ఈమె హిందీ సినిమా పరిశ్రమలో అడుగు పెట్టింది. అక్కడ లక్కీగా తెలుగులో చేసిన సినిమాల కారణంగా ఆఫర్లు బాగానే వచ్చాయి. హిందీలో ఈమె చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. అయినా కూడా వరుస ఆఫర్లు వస్తున్నాయి. తాజాగా ఈమె రెట్రో సినిమాలో నటించింది.సూర్య హీరోగా కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందిన 'రెట్రో' సినిమాలో హీరోయిన్‌గా పూజా హెగ్డే నటించింది. ఆ సినిమాలోని పూజా హెగ్డే లుక్‌కి మంచి స్పందన లభించింది. టీజర్ మొదలుకుని ప్రతి ప్రమోషన్ వీడియో, పోస్టర్‌లో పూజా హెగ్డే లుక్‌కి మంచి మార్కులు పడ్డాయి. ఈ సినిమా పై పాజిటివ్ బజ్ ఉన్న నేపథ్యంలో పూజా హెగ్డే కోలీవుడ్‌లో సూపర్ హిట్ దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. పూజా హెగ్డే ప్రస్తుతం చేస్తున్న సినిమాల అన్నింటిలోకి ఈ సినిమాపై అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఆమె కూడా ఈ సినిమా విజయం పట్ల నమ్మకంగా ఉంది. మే 1న విడుదల కాబోతున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా పూజా హెగ్డే ఒక ఇంటర్వ్యూలో పాల్గొంది.పూజా హెగ్డే ఆ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ...రెట్రో సినిమా నన్ను పూర్తి విభిన్నంగా చూపించబోతోంది. నా నటన సామర్థ్యంను చూపించే విధంగా ఉంటుంది. యాక్షన్, డాన్స్, ఎమోషన్స్ ఇలా అన్ని చూపించేందుకు నాకు అవకాశం దక్కింది. సినిమా స్క్రిప్ట్ గురించి చర్చించేందుకు దర్శకుడు కలుద్దామని చెప్పినప్పుడు మేకప్ లేకుండా రమ్మన్నారు. నాకు చాలా కాలంగా మేకప్ లేకుండా నటించాలనే కోరిక ఉంది. ఆయన మేకప్ లేకుండా రమ్మనడంతో మరింత ఆసక్తి పెరిగింది. ప్రభాస్ 'రాధేశ్యామ్' సినిమాలో నన్ను చూసి, నా ఎక్స్‌ప్రెషన్స్, యాక్టింగ్ స్కిల్స్ చూసి రెట్రోకి ఎంపిక చేసినట్లు దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు ఆ సమయంలో చెప్పుకొచ్చారు.సుదీర్ఘ కాలంగా ఇండస్ట్రీలో ఉన్న నాకు తమిళ్‌లో మొదటి ఆఫర్ దక్కింది. టాలీవుడ్ నాకు సినిమా ఇండస్ట్రీలో నిలదొక్కుకునే సత్తా ఇస్తే, కోలీవుడ్ మొదటి ఆఫర్‌ను ఇచ్చింది. అది ఎప్పటికీ మరచిపోలేను. కెరీర్ ఆరంభంలో కొన్ని సినిమాలను ఇష్టం లేకుండానే చేయాల్సి వచ్చింది. కొన్ని సినిమాలకు ఎలా నో చెప్పాలో తెలియక ఓకే చెప్పాను. ఆ సినిమాల్లోని పాత్రలు ఇష్టం లేకుండానే చేయాల్సి వచ్చింది. కానీ రాను రాను నేను ఎంపిక చేసుకునే ప్రాజెక్ట్‌ల విషయంలో స్పష్టత వచ్చింది. నో చెప్పడం నేర్చుకున్నాను. మంచి కథలను మాత్రమే ఎంపిక చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు వెళ్తున్నాను అంటూ పూజా హెగ్డే చెప్పుకొచ్చింది. తెలుగులో ఈ అమ్మడి రీ ఎంట్రీ కోసం అభిమానులు వెయిట్ చేస్తున్నారు.



## మలయాళ నటితో రొమాన్స్..

టాలీవుడ్ స్టార్ హీరో గోపీచంద్ SVCC(శ్రీ వెంకటేశ్వరా సినీ చిత్ర) బ్యానర్ లో తన నెక్స్ట్ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశారు. గోపీచంద్ సూపర్ హిట్ 'సాహసం' తర్వాత రెండోసారి ఈ నిర్మాణ సంస్థతో చేతులు కలిపారు. SVCC 39వ చిత్రంగా ఈ మూవీ రూపొందనుంది. ఈ సందర్భంగా ఈరోజు పూజ కార్యక్రమాలతో సినిమాను గ్రాండ్ గా లాంచ్ చేశారు. నిర్మాతలు BVSN ప్రసాద్, బాపీనీడు, గోపిచంద్ తదితరులు పూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కుమార్ సాయి దర్శకత్వం ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్యామ్ దత్ సినిమాటోగ్రాఫర్ గా పనిచేస్తున్నారు. ఇందులో గోపిచంద్ సరసన కథానాయికగా మలయాళ నటి మీనాక్షి దినేష్ నటిస్తోంది. మే లేదా జూన్ లో షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం. సినిమాలోని ఇతర నటీనటుల విషయాలు కూడా త్వరలోనే వెల్లడించనున్నారు.



## క్షుద్రపూజలు, ఆత్మలు..

నటి హన్సిక ప్రధాన పాత్రలో నటించిన సూపర్ హిట్ హర్రర్ థ్రిల్లర్ 'గార్డియన్'. గతేడాది తమిళ్ లో విడుదలైన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. సస్పెన్స్, హర్రర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. దాదాపు ఏడాది తర్వాత ఈ సినిమా తెలుగు వెర్షన్ ఓటీటీ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. ఏప్రిల్ 24 అంటే ఈరోజు నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫార్మ్ 'ఆహా' లో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆహా టీజర్ విడుదల చేసింది. హర్రర్ జోనర్ ఇష్టపడేవారికి ఈ సినిమా బాగా నచ్చుతుంది. శబరి, గురుశర్వనన్ దర్శకత్వంలో వహించిన ఈ చిత్రంలో సురేష్ మీనన్, సుప్రవా మండల్, శ్రీమన్, మొట్టై రాజేంద్రన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. రాజశేఖర్ అన్నభీమోజు నిర్మించారు. సామ్ సీఎస్ సంగీతం అందించారు.



## అబ్బా! బ్లూ శారీలో ప్రియాంక భలే ఉందిగా..

బిగ్ బాస్ బ్యూటీ, బుల్లితెర నటి ప్రియాంక జైన్ నీలిరంగు చీరలో ఆకట్టుకుంటోంది. స్టన్నింగ్ ఫోజులతో నెటిజన్లను ఫిదా చేస్తోంది. ఈ ఫొటోలను మీరు కూడా చూసేయండి. నీలిరంగు చీరలో ఫిదా చేస్తున్న అందాల భామ ప్రియాంక. తరచూ సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటోలతో బ్యూటీ అందాల ఆరబోత. మ్యాచింగ్ బ్యాంగిల్స్, చెవిపోగులతో ప్రియాంక ఆకర్షణీయమైన ఫోజులు. బిగ్ బాస్ సీజన్ 7 తో భారీ పాపులారిటీ. ప్రస్తుతం ఆహా లో డాన్స్ ఐకాన్ జడ్జ్ గా వ్యవహరిస్తుంది. మౌనరాగం సీరియల్ తో ఫుల్ క్రేజ్.సోషల్ మీడియా, యూట్యూబ్ లో లక్షల్లో ఫాలోవర్లు







## ఇప్పపువ్వుకు ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాల్లో ప్రత్యేక స్థానం ఉంది

### ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీల సంస్కృతి - సంప్రదాయాలలో ఇప్పపువ్వుకు ప్రత్యేక స్థానం ఉందని ఖానాపూర్ నియోజవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూరు మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్ లోని పిఎంఆర్సి భవనంలో నిర్వహించిన ఇప్పపువ్వు పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఇప్పపువ్వుతో తయారుచేసిన లడ్డు, జొన్న గట్కా, మక్క గట్క, గారెలు, పలు రకాల వంటకాల స్టాల్‌ను పరిశీలించారు. అనంతరం ఇప్పపువ్వ చెట్టుతో పాటు జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఇప్పపువ్వుతో అనేక రకాల లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. రక్తహితనతో బాధపడుతున్న వారికి ఇప్పపువ్వ లడ్డుతో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందని తెలిపారు. ఆదివాసీల జీవితాలతో ఇప్పపువ్వుతో విడదీయని అనుబంధం ఉందని, ప్రతి ఒక్కరూ ఇప్పపువ్వును వినియోగించాలన్నారు. నాడు జిల్లా కలెక్టర్‌గా పని చేసి, నేడు సీఈఓగా విధులు నిర్వహిస్తున్న దివ్య దేవరాజన్ ఇప్పపువ్వ పండుగను ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి, జిల్లా సార్మేడి దుర్గు పటేల్, ఏపిఓ(పివిటీజి) మెస్రం మనోహర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువుల వాడకం ఆరోగ్యానికి శ్రేయస్కరం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**




సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటలను వాడటం ఆరోగ్యానికి శ్రేయస్కరమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలో హార్టికల్చర్ మరియు సిఫీఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మామిడి పండ్ల నూతన ఆర్గానిక్ దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతులు తమ పంట పొలాలలో రసాయానిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులు వాడకంపై దృష్టి సారించాలని అన్నారు. రసాయన ఎరువులు వాడకం వల్ల భూసారం దెబ్బతిని నష్టాలు కలుగుతాయని పేర్కొన్నారు. మన పూర్వీకులు సేంద్రియ ఎరువులను వాడి రుచికరమైన పండ్లను, ధాన్యాలను పండించేవారని, దాంతో వారు శారీరికంగా మానసికంగా దృఢంగా ఉండి రోగాల బారిన పడకుండా ఉండే వారని తెలిపారు. నాడు మనం వాడే రసాయనాలను వాడి, భూమీతో పాటు ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతం లోనీ రైతులు స్వశక్తితో మెలగడానికి ప్రభుత్వాలు చేయితనందిస్తున్నాయనీ తెలిపారు. సేంద్రియ పద్ధతి ద్వారా పండించిన పండ్లను, ధాన్యాలను ప్రతి ఒక్కరూ తప్పకుండా కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంత్, పిఏసిఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఆర్టీఏ జిల్లా కమిటీ మెంబర్ దూట రాజేశ్వర్, హార్టికల్చర్ అధికారులు, సిపిఎఫ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండలం లోని సుద్దగూడ గ్రామంలో 39 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్నీ ప్రారంభించిందన్నారు. నిజమైన లబ్ధిదారులకు 100శాతం ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలోని భావిని పరిశీలించారు. నీటి ఎద్దటీ ఉన్న ప్రాంతాలలో బోర్లు వేసి, ప్రజల దాహార్తిని తీరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## వడ్డీ వ్యాపారులపై కొరడా ఝులిపించిన ఎస్పీ

- జిల్లా వ్యాప్తంగా 10 మండలాల్లో 30 బృందాలతో ఆకస్మిక దాడులు
- జిల్లా వ్యాప్తంగా 31 మంది వడ్డీ వ్యాపారులపై కేసులు నమోదు

**ఇచ్చోడ, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

పలువురు వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వారి ఇండ్లలో ప్రత్యేక పోలీసు బృందాలుగా ఏర్పడి డాక్యుమెంట్లు, చెక్ బుకులు, ప్రామిసరీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇచ్చోడ మండల కేంద్రంలో వివిధ వ్యాపారాల ముసుగులో వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న 10 మందిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇచ్చోడ మండలం లోని జామిడి గ్రామానికి చెందిన పాన్ పట్టే సుభాష్, పాన్ పట్టే సుధాకర్, వెన్నెల కృష్ణ (మర్లెస్ టైలర్) విద్యానగర్, ఆమె జ్ఞానేశ్వర్ (బి), దొంగ్రే విజయకుమార్ విద్యానగర్, బలగం నరేందర్ గెర్జామ్, ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వ్యక్తి కదం సుదర్శన్ టీచర్స్ కాలనీ, బంగారం వ్యాపారం చేసే ఉదాన్సు మోహన్ తోరె సంజీవ్లపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. అదే విధంగా బోథ్ మండలంలో ఆరుగురు వడ్డీ వ్యాపారస్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు స్పందించిన ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజాన్ ఆదేశాల మేరకు ఆరు మండలాలలో బుధవారం ముప్పై బృందాలతో ఆకస్మిక దాడులు నిర్వహించారు. బోథ్ మండలానికి చెందిన వడ్డీ వ్యాపారస్తులు రమాకాంత్, భీమన్న, గంగయ్య, కిషోర్, సాయినగర్ కాలనీకి చెందిన ఏర్నాల ఉమేష్, ధన్నూర్ గ్రామానికి చెందిన గంగారంలపై కేసులు నమోదు అయినట్లు తెలిపారు.





## బీహార్ కూలీలను తొలగించాలని రాస్తారోకో

**బోథ్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని ధన్నూర్ గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అయితే జొన్నల కొనుగోలు కేంద్రంలో కూకం వేసేందుకు, లారీలలో సంచులు లోడ్ చేయడానికి బీహార్ కూలీలను ఏర్పాటు చేయగా గురువారం స్థానికంగా ఉన్న కూలీలు జొన్నల కొనుగోలు కేంద్రంలో మాకు కూడా పనిచేయడానికి అవకాశం కల్పించాలని గురువారం అడెల్లి వెళ్లే రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. ఆ రోడ్డుపై ట్రాఫిక్ జాం కావడంతో విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మార్కెట్ కమిటీ అధికారులతో కూలీల సమస్య గురించి వారికి తెలుపగా వారు సానుకూలంగా స్పందించడంతో కూలీలు రాస్తారోకో విరమించారు.